మావోయిస్టుల కదలికపై నిఘా ఉండాలి

భూపాలపల్లి ఎస్పీ కిరణ్‌ఖరే

పోలీసులతో మాట్లాడుతున్న ఎస్పీ

మహదేవపూర్, నవంబర్ 14: మావోయిస్టుల కదలికలపై పటిష్ట నిఘా ఉండాలని, గంజాయిని పూర్తి స్థాయిలో అరికట్టాలని ఎస్పీ కిరణ్‌ఖరే అన్నారు. గురువారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి, నమోదయ్యే కేసులు, వాటి స్థితి గతులు సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ మహదేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధి మహారాష్ట్ర సరిహద్దును కలిగి ఉన్నందున మావోయిస్టుల కదలిక పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బాధితులు ఫిర్యాదు చేయగానే విచారణ జరిపి, న్యాయం చేయాలన్నారు. అనంతరం అధికారులతో కలిసి స్టేషన్ పరిసరాలను పరిశీలించి ఆవరణలో మొక్కలు నాటారు. ఆయన వెంట కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, సీఐ కే రామచంద్రరావు, ఎస్సై పవన్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

కాటారం : మండలంలోని శంకరంపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్‌తో కలిసి ఎస్పీ కిరణ్‌ఖరే పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, సీఐ నాగార్జున రావు, ఎస్సై అభినవ్, పీఏసీఎస్ సీఈవో సతీశ్, రైతులు పాల్గొన్నారు.

సహకార సంఘాల ద్వారానే పల్లె ప్రగతి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

సహకార జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్

రేగొండ/ కృష్ణకాలనీ/ గణపురం, నవంబర్ 14 : సహకార సంఘాల ద్వారానే పల్లె ప్రగతి సాధ్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సహకార సంఘాల వారోత్సవాల్లో భాగంగా రేగొండ పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావు ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సహకార జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు, రైతుల ఆర్థికాభివృద్ధికి సహకార సంఘాలు ఎనలేని కృషి చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార సంఘ అధికారి వాల్యానాయక్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ రాజు, ఏరియా అధికారి శ్రావణ్‌రెడ్డి, సీవో జగన్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటోజు కిష్టయ్య, ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య, నాయకులు మోడెం ఉమేశ్‌గౌడ్, పత్తి ప్రభాకర్ పాల్గొన్నారు. గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్ర గ్రంథాలయంలోని ర్వహించిన కార్యక్రమంలో సరస్వతీ, భారత ప్రథమ ప్రధాన మంత్రి నెహ్రూ, గ్రంథాలయ శాస్త్ర పితామహుడు రంగనాథన్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రతి రోజూ గ్రంథాలయానికి వెళ్లి సమాచారాన్ని సేకరించి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. అదనపు కలెక్టర్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఇన్‌చార్జి చైర్ పర్సన్ విజయలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, గ్రంథాలయ కార్యదర్శి శ్రీలత, జిల్లా పరీక్షల విభాగపు అసిస్టెంట్ కార్యదర్శి శనిగరపు భద్రయ్య, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. గణపురం మండలం చెల్పూరులో రూ.1.56 కోట్లతో నిర్మించిన పీహెచ్‌సీని, జంగుపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి ఎమ్మెల్యే జీఎస్ఆర్ ప్రారంభించారు. డీఎంహెచ్‌వో మధుసూదన్, పీహెచ్‌సీ వైద్యురాలు స్వాతి, ఎంపీడీవో భాస్కర్, పీఏసీఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్‌యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజేందర్, వైస్ చైర్మన్ కావాటి రవీందర్ పాల్గొన్నారు.

తల్లి స్నేహితుడి కూతురికి రూ.2లక్షల ఆర్థిక చేయూత

ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

టేకుమట్ల, నవంబర్14 : తన తల్లితో చిన్నప్పుడు చదువుకున్న స్నేహితుడి కూతురు ఆపదలో ఉండగా ఓ ఎన్ఆర్ఐ ఆర్థిక చేయూతనందించాడు. ఆపరేషన్ కోసం రూ.2 లక్షలు అందించి అండగా నిలిచాడు. వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన దండ్రె రమేశ్ -కవిత దంపతుల చిన్న కూతురు మహాలక్ష్మి లివర్ సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతున్నది. లివర్ ట్రాన్స్ ప్లాంట్ ఆపరేషన్‌కు రూ.30 లక్షలకు పైగా ఖర్చు అవుతుందని తెలుకున్న రమేశ్ స్నేహితులు కార్యూరి నారాయణ, కాసర్ల రజిత మిత్రుల ద్వారా రూ.1.20 లక్షలు అందజేసి, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేశారు. దీంతో పాటు చాలా డబ్బులు అవసరం ఉన్నాయని గర్శికపల్లి గ్రామానికి చెందిన కాసర్ల రజిత అమెరికాలో కుమారుడు వినయ్‌రెడ్డి, కోడలు ప్రసన్నకు వివరించింది. దీంతో చలించి పోయిన వారు రూ. 2 లక్షలు పంపించారు. బాల్య మిత్రులైన రజిత, నారాయణ, గాదం రమేశ్, చింతల కుమార్ దవాఖానకు వెళ్లి బాధిత కుటుంబానికి అందజేశారు. ఇంకా తమకు తెలిసిన వారి నుంచి విరాళాలు సేకరించి మరింత ఆర్థిక సాయం అందించేందుకు ప్రయత్నం చేస్తామని చెప్పారు. దీంతో రమేశ్‌కుటుంబ సభ్యులు మిత్రులకు, రజిత కొడుకు, కోడలికి కృతజ్ఞతలు తెలిపారు.

గ్రూప్- 3కి పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి

- **దివ్యాంగులకు ప్రత్యేక గదిని కేటాయించాలి**
- **ములుగు, భూపాలపల్లి కలెక్టర్లు టీఎస్ దివాకర, రాహుల్ శర్మ**

భూపాలపల్లి రూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి రూరల్/ములుగు రూరల్, నవంబర్ 14 : గ్రూప్-3 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి, ములుగు కలెక్టర్లు రాహుల్‌శర్మ, టీఎస్ దివాకర అధికారులను ఆదేశించారు. గురువారం వారు అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. పరీక్ష నిర్వహణలో రూ ట్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్ల విధులు అత్యంత కీలకమన్నారు. విధులు కేటాయించిన సిబ్బంది ఉద యం 7గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూ చించారు. భూపాలపల్లి జిల్లాలో 17 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, 3,707 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నారని తెలిపారు. 17మంది పరిశీలకులు, 34మంది బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు, ఒక బయోమెట్రిక్ సూపర్‌వైజర్‌ను నియమించినట్లు చెప్పారు. కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ పోలీస్ ఎస్కార్ట్ భద్రతతో తరలించడానికి క్లోస్డ్ వాహనాల ఏర్పాటుతో పాటు ఐదుగురు రూట్ అధికారులను నియమించామని తెలిపారు. 14మంది దివ్యాంగ అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నారని, వారికి ఇంటర్మీడియట్ విద్యార్హత ఉన్న వారిని స్క్రైబ్స్‌గా నియమించనున్నట్లు చెప్పారు. ములుగు జిల్లాలో 9పరీక్ష కేంద్రాల్లో 2,173మంది అభ్యర్థులు గ్రూప్-3 పరీక్షకు హాజరు కానున్నారని కలెక్టర్ టీఎస్ దివాకర తెలిపారు. పరీక్షకు 9మంది పరిశీలకులు, 9మంది చీఫ్ సూపరింటెండెంట్లు, ముగ్గురు ఫ్లయింగ్ స్క్వాడ్స్, 10మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 120మంది ఇన్విజిలేటర్లు, ఫ్లోర్ ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు. ములుగులో 8మంది దివ్యాంగ అభ్యర్థులు పరీక్షలకు హాజరుపుతున్నందున ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగిన వారిని స్క్రైబ్స్‌గా నియమించి వారికి ప్రత్యేక గదిని కేటాయించడంతో పాటు అదనంగా 50నిమిషాల సమయం ఇవ్వడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రం ముం దు చీఫ్ సూపరింటెండెంట్ హాలు, పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం ఏర్పాట్లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భూపాలపల్లిలో పరీక్ష జిల్లా నోడల్ అధికారి విజయలక్ష్మి, పోలీస్ నోడల్ అధికారి కిషన్, కో-ఆర్డినేటర్ వెంకన్న, ఆర్టీవో సంధాని, విద్యుత్‌శాఖ ఎస్ఈ మల్చూర్, ఆర్డీవో మంగీలాల్, కలెక్టరేట్ ఏవో ఖాజా మోహినుద్దీన్, ములుగులో అదనపు కలెక్టర్ సంపత్‌రావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న పుట్ట మధు

బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మహముత్తారం,నవంబర్14: బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ పెట్టే కేసులకు భయపడేది లేదని, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. గురువారం ఆయన మండలంలోని మాదారం, కుకునూరు గ్రామాలకు చెందిన దాసరి పోచయ్య, సాట్ల సమ్మయ్య ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటాలకు పూలు వేసి నివాళులరించారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు.

అఖిలభారత సహకార వారోత్సవాలు

మహదేవపూర్/ కాటారం/వాజేడు, నవంబర్ 14 : మహదేవపూర్, కాటారం, వాజేడు మండల కేంద్రాలోని పీఏసీఎస్ ఆవరణల్లో గురువారం అఖిలభారత సహకార వారోత్సవాల నేపథ్యంలో చైర్మన్లు చల్ల తిరుపతిరెడ్డి, దుబ్బాట స్వామి, యగ్గడి అంజయ్య సహకార జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారం రోజులపాటు సహకార సంఘం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు తోట సుధాకర్, ఇబ్రహీం, తిరుపతిరెడ్డి, కుక్కల అజయ్ కుమార్, ఐలి రాజబాబు, దండ్రు రాజయ్య, సీతూవోలు రాజబాబు, ఎడ్ల సతీశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, మాజీ చైర్మన్ ఎనమండ్ర వామన్‌రావు, సంఘం ఉపాధ్యక్షుడు వాత్సవాయి జగన్నాథరాజు, డైరెక్టర్ జాడి సమ్మయ్య, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

48గంటల్లో ఖాతాల్లో నిధులు జమ చేయాలి

కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, నవంబర్ 14 : రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల్లో బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ఐడీవోసీ కార్యాలయంలో అధికారులతో సమాశం నిర్వహించి మాట్లాడారు. సరైన తేమ శాతం తో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. మిల్లుల పర్యవేక్షణకు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డీఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, రవాణా అధికారి సంధాని, మిల్లర్ సంఘాల ప్రతినిధులు, ట్రాన్స్ పోర్టర్లు పాల్గొన్నారు.

సాంకేతిక లోపంతో నిలిచిన విద్యుత్ సరఫరా

వాజేడు, నవంబర్ 14 : మండలకేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో గుమ్మడిదొడ్డి, పూసూరు ఫీడర్‌లోని 11కేవీ లింక్ బ్రేకర్లలో సాంకేతిక సమస్య కారణంగా గురువారం ఉదయం 9గంటల సమయంలో జగన్నాథపురం ఫీడర్‌తోపాటు గుమ్మడిదొడ్డి, పూసూరు ఫీడర్లలో విద్యుత్ సరఫరాను అధికారులు నిలిపివేశారు. సమస్యను గుర్తించి మరమ్మతుల అనంతరం సాయంత్రం విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు.

క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి

- **ఎస్పీ డాక్టర్ పీ శబరీష్**
- **ముగిసిన కాళేశ్వరం జోన్ క్రీడలు**

విజేతగా నిలిచిన జట్టుకు ట్రోఫీని అందిస్తున్న ఎస్పీ

ములుగురూరల్, నవంబర్ 14 : విద్యార్థి దశలో చెడు వ్యసనాలకు లోనుకాకుండా క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని ఎస్పీ డాక్టర్ పి శబరీష్ అన్నారు. గురువారం ఆయన జాకారం గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న కాళేశ్వరం జోన్ క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విజేతలుగా నిలిచిన జట్లకు ట్రోఫీలను అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, భవిష్యత్‌లో ఎదగడానికి ఎంతో దోహదపడుతాయని అన్నారు. అనంతరం ఎస్పీని పేరెంట్స్ కమిటీ, ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించి సుభాష్‌చంద్రబోస్, గాంధీజీ, భగత్‌సింగ్ చిత్రపటాన్ని అందించారు. కార్యక్రమంలో జోనల్ అధికారి అరుణకుమారి, డీసీవోలు శ్రీనివాస్‌రావు, జోనల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రావు, పీఈటీలు భాస్కర్, చంద్రమౌళి, వెంకట్‌రెడ్డి, కేర్ టేకర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు సదయ్య, రజిత, 11పాఠశాలల ప్రిన్సిపాల్స్, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌గా మహదేవపూర్ పాఠశాల

పరిశీలించిన ఆర్కిటెక్ట్ కన్సల్టెంట్ బృందం

మహదేవపూర్ పాఠశాలను పరిశీలిస్తున్న బృందం సభ్యులు

మహదేవపూర్, నవంబర్ 14 : మండల కేంద్రంలోని కాంప్లెక్ స్కూళ్లను కలిపి మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దేందుకు మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు క్షేత్ర ఆర్కిటెక్ట్ కన్సల్టెంట్ అధికారుల బృందం గురువారం పరిశీలించింది. ముందుగా వారు ఎంపీడీవో కార్యాలయంలో పాఠశాలల హెచ్ఎంలతో సమావేశం ఏర్పాటు చేశారు. అదనపు తరగతి గదుల నిర్మాణం, మరమ్మతులు, తాగునీరు, మూత్రశాలల ఏర్పాటు చేసేందుకు పాఠశాలల వారీగా వివరాలు తెలుసుకున్నారు. అనంతరం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల ఆవరణను కన్సల్టెంట్ బృందం ప్రత్యక్షంగా సందర్శించి పలు అంశాలపై చర్చించింది. మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దేందుకు కావాల్సిన సదుపాయాలపై నివేదిక రూపంలో కలెక్టర్‌కు అందజేయనున్నట్లు బృందం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ సాయిలు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, హెచ్ఎం బండం రాజిరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి కల్పన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజలు సుభిక్షంగా ఉండాలనే విగ్రహ ప్రతిష్ఠ

కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు

శంకుస్థాపన చేస్తున్న కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు

ఏటూరునాగారం, నవంబర్ 14 : స్థానిక క్రాస్‌రోడ్డులోని హనుమాన్ ఆలయం వద్ద 45 అడుగుల అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఇక్కడ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు సూర్యనారాయణ శర్మ, మణికంఠ శర్మ, ముక్కామాల వెంకటనారాయణశర్మ, రామాలయం, శివాలయం, సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్లు అలువాల శ్రీనివాస్, మడుగూరి ప్రసాద్, పెండ్యాల ప్రభాకర్, బీఆర్ఎస్, గ్రామ పెద్దలు ఇర్సవడ్ల వెంకన్న, గడదాసు సునీల్‌కుమార్, కాకులమర్రి ప్రదీప్‌రావు, తాడూరి రఘు, తుమ్మ మల్లారెడ్డి, నూతి కృష్ణమూర్తి, ఈసం నర్సయ్య, గండపెల్లి సత్యం, తాటి కృష్ణ, దన్నపునేని కిరణ్, పోగుల లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ విజయ, ఈక మహాలక్ష్మి, కుమ్మరి చంద్రబాబు, చిన్ని కృష్ణ, బచ్చు సత్యనారాయణ, వెలగందుల మాధవ్, భూక్యా జంపన్న, వలిబాబా, నూతి రమేశ్, పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్‌తోపాటు సుమారు 200మంది వరకు పాల్గొన్నారు.

జెన్కోలో ఉద్యోగావకాశాలు కల్పించండి

మంత్రి పొంగులేటికి భూ నిర్వాసితుల వినతి

మహదేవపూర్ (మల్హర్) నవంబర్ 14 : జెన్కోలో ఉద్యోగావకాశాలు కల్పించి డేంజర్ జోన్ లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరుతూ తాడిచర్ల, కాపురం గ్రామాల భూ నిర్వాసితులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. కాపురం శివారులోని 488, 489, 574,586 సర్వే నంబర్లలో రైతులకు నష్టపరిహారం అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. ఆనాటి జెన్కో అధికారులు తాడిచర్ల గ్రామంలోని నిరుద్యోగులకు మూడు వేల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని వాటిని నేటి వరకు అమలు చేయలేదన్నారు. అధికారులు ఇచ్చిన హామీ ప్రకారం తమను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.

వైభవంగా బుగులు వేంకటేశ్వరుడి కల్యాణం

రథంపై ఊరేగుతున్న స్వామివారు

రేగొండ, నవంబర్ 14 : బుగులు వేంకటేశ్వరుడి కల్యాణం గురువారం కనుల పండువగా జరిగింది. మండలంలోని తిరుమలగిరి పాండవుల గుట్టల్లో ప్రతి ఏటా కార్తీక మాసంలో ఐదు రోజుల పాటు బుగులోని జాతర బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. గురువారం ఉదయం తిరుమలగిరి గ్రామంలో వంశీయ ఆర్చకులు కుర్మాచలం వెంకటేశ్వర్లు ఇంట్లో ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్న రథంపై స్వామివారిని ఊరేగించారు. గుట్టపైకి తీసుకెళ్లిన అనంతరం కల్యాణ వేడుకలు నిర్వహించి సాయంత్రం స్వామి వారిని గుట్ట పై ప్రతిష్ఠించారు. దీంతో జాతర ప్రారంభమైనట్లు జాతర కమిటీ ప్రకటించింది. చైర్మన్ రొంటల వెంకటస్వామి, ఈవో బిళ్ల శ్రీనివాస్, డైరెక్టర్లు, గ్రామస్తులు నిమ్మల విజేందర్, రమణారెడ్డి పాల్గొన్నారు.

పంటలకు సాగు నీరు అందించాలి

వెంకటాపురం(నూగూరు), నవంబర్ 14 : పాలెంవాగు ప్రాజెక్టు కాల్వల ద్వారా రైతులకు సకాలంలో సాగునీరు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వెంకట్రావ్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పాలెంవాగు ప్రాజెక్టులో చేప పిల్లలను వదిలి కాల్వలను పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతూ రైతులకు సాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. అనంతరం సమగ్ర సర్వేను పరిశీలించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ మోహన్‌రావు, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, సీఐ కుమార్, ఎస్సై తిరుపతిరావు ఉన్నారు.

బాలల హక్కుల వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

ములుగురూరల్, నవంబర్ 14 : బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై అవగాహన కల్పించే పోస్టర్లను గురువారం కలెక్టర్ టీఎస్ దివాకర ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమశాఖ అధికారి శిరీష, సీడీపీవోలు మల్లేశ్వరీ, ప్రేమలత, ధనలక్ష్మి, బాలసదనం సూపరింటెండెంట్ సుమతి, డీసీపీవో ఓంకార్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

కాళేశ్వరంలో లింగోద్భవ పూజలు

కాళేశ్వరం, నవంబర్ 14 : కార్తీక మాసం గురువారం సందర్భంగా కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో అర్ధరాత్రి అర్చకులు లిగోద్భవ పూజలు చేశారు. తెల్లవారు జాము నుంచే భక్తులు త్రివేణి సంగమం గోదావరి తీరంలో స్నానాలు చేసి ప్రత్యేక దీపాలు వదిలి, సైకత లింగాలకు ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారికి అభిషేకాలు చేశారు. శుభనంద దేవి (పారతి అమ్మవారు)ఆలయంలో అర్చకులు కుంకుమ అర్చన పూజలు భక్తులకు చేశారు. ఆలయ ఆవరణలోని తులసి, మారేడు చెట్టు వద్ద లక్ష వొత్తులు, కార్తీక దీపాలు వేలిగించారు. వివిధ పూజల ద్వారా ఆలయానికి రూ.6.71 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. అలాగే సాయంత్రం గోదావరి మాతకు మూడో రోజు హారతి ఇచ్చారు.

కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకత పాటించాలి

కాటారం, నవంబర్ 14 : ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలు పారదర్శకత, బాధ్యత పాటించాలని అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ అన్నారు. మండలంలోని శంకరంపల్లి, మల్హర్ మండలం కొండంపేట గ్రామాల్లో గురువారం ఆయన కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఇన్‌చార్జిలకు సూచనలు చేశారు. కొలతలు, నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్ ఉన్నారు.

నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలి

భూపాలపల్లి రూరల్, నవంబర్ 14 : నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి ప్రతి సింగరేణి కార్మికుడు తన వంతు కృషి చేయాలని భూపాలపల్లి ఏరియా ఇన్‌చార్జి వెంకటరాంరెడ్డి అన్నారు. గురువారం జీఎం కార్యాలయములో బొగ్గు నాణ్యత వారోత్సవాలు నిర్వహించగా ఆయన హాజరై క్వాలిటీ పతకాన్ని ఆవిష్కరించి, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతే ప్రగతికి ప్రామాణికమని, దాని పరిరక్షణ అందరి బాధ్యతని అన్నారు. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం కవీంద్ర, అధికార ప్రతినిధి మారుతి, ఏజీ ఎం ఎస్ జ్యోతి, డీజీఎం రవికుమార్, ఏఐటీయూసీ నాయకుడు మో టపలుకుల రమేశ్, ఐఎన్‌టీయూసీ నాయకుడు వేణుగోపాల్ పాల్గొన్నారు.

కోటగుళ్ల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

గణపురం, నవంబర్ 14 : కోటగుళ్ల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని భూపాలపల్లి జిల్లా ప్రధాన దవాఖాన సూపరిండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ అన్నారు. కార్తీక మాసోత్సవాల్లో భాగంగా ఆయన గురువారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయం పేరుతో ముద్రించిన బ్యాగులను ఆయన ఆవిష్కరించారు. నవీన్ మాట్లాడుతూ ఆలయ శిల్ప సంపదను భావితరాలకు అందించాలన్నారు. ఆలయ అర్చకులు నాగరాజు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అధికారులు, పాఠకులతో కలెక్టర్

పఠనాసక్తిని పెంపొందించుకోవాలి

ములుగురూర ల్, నవంబర్ 14 : ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను వినియోగించుకుంటూ పఠనాసక్తిని పెంపొందించుకోవాలని కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయ కార్యాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను చైర్మన్ బానోత్ రవిచందర్‌తో కలిసి కలెక్టర్ టీఎస్ దివాకర జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించి లక్ష్యం దిశగా పయనించాలని అన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి అలివేలు, సిబ్బంది ఉన్నారు.

జ్వాలా ట్రస్టుకు హానరరీ డాక్టరేట్ అవార్డు

మంగపేట, నవంబర్ 14 : గత 11ఏళ్లుగా ప్రజా సేవ చేసిన నేపథ్యంలో జ్వాలా ట్రస్టు ఏసియా వేదిక్ ఇంటర్ నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ సోషల్ అకాడమీ తరుపున హానరరీ డాక్టరేట్ అవార్డుకు ఎంపికైనట్లు ట్రస్టు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోడెల నరేశ్, మునిగాల రాకేశ్ గురువారం తెలిపారు. కోవిడ్‌తోపాటు, మిగతా సమయాల్లో కూడా అనేక మంది నిరుపేదలు, తల్లిదండ్రులను కోల్పోయిన వారు, అనారోగ్య బాధితులకు జ్వాలా ట్రస్టు ద్వారా వివిధ రూపాల్లో సేవ లందించి, అవార్డు పొందుకున్న ట్రస్టు బృందాన్ని ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

వెంకటాపురం(నూగూరు), నవంబర్ 14 : రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలైన ఘటన గురువారం మండల పరిధిలోని కంకలవాగు సమీపంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం... మండలకేంద్రం నుంచి ఏటూరునాగారం వైపు వెళ్తున్న 102వాహనాన్ని వాజేడు నుంచి మండలకేంద్రానికి ప్రయాణికులతో వస్తున్న ఆటో కంకలవాగు సమీపంలో ఢీకొట్టింది. ఆటోలో ప్రయాణిస్తున్న నూగూరు గ్రామానికి చెందిన పోసాని, రమణ, రాధికతో పాటు ధర్మారం గ్రామానికి చెందిన రాంబాబులకు గాయాలయ్యాయి. వారిని మండలకేంద్రంలోని ద